


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం 16 అక్టోబరు 2025 | పేజీలు 8



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# టిడిపి కార్యాలయంలో అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మాజీ రాష్ట్రపతి, అణు శాస్త్రవేత్త, భారతరత్న ఏపీజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బుధవారం టిడిపి కార్యాలయంలో మండల టిడిపి మైనారిటీసెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు అభిమానులు కార్యకర్తల హర్షధ్వానాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో క్షిపణిలను కనుగుని దేశాన్ని అణుశాస్త్రవేత్తగా ప్రపంచంలో గుర్తింపు పొంది దేశానికి మంచిపేరు



ప్రతిష్టలు తీసుకువచ్చిన మహనీయులు అబ్దుల్ కలామ్ అని కొనియాడారు. అదేవిధంగా అబ్దుల్ కలామ్ కృషి పట్టుదలతో దేశంలో క్షిపణిలను తయారుచేసి ప్రయోగాలు చేశారని క్షిపణిల వలన నేడు భారతదేశం ప్రపంచంలో ప్రత్యేక స్థానం ఏర్పర చుకుని శత్రుదేశాలకు ధైర్యంగా నిలిచినట్లు భారత రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం అన్నివర్గాల ప్రజల అభిమానాన్ని పొందారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, పిఏసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, కె.వెంకటకొండయ్య, డి.ఆదినారాయణ, మహబూబ్ బాషా, పఠాన్ ఖాజా(బ్రదర్స్),నాగూర్, టిడిపి మైనారిటీ నాయకులు, పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పచ్చదనం పరిశుభ్రతతో గ్రామ సీమలు అభివృద్ధి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పచ్చదనంతో కూడిన పరిశుభ్రతకు గ్రామ సీమలు అభివృద్ధి చెందేలా గ్రామ సర్పంచులు,ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి రవికుమార్ తెలియజేశారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులకు,ఉపసర్పంచ్ లకు పరిశుభ్రతపై శిక్షణా తరగతులు నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిస్థితి కార్యక్ర మాల అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులను సద్వినియో గపరచుకోవాలన్నారు.ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో శిక్షణ తరగతుల కోఆర్డినేటర్లు శ్రీనివాసరెడ్డి,సాధిక్ ఆలీ, వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ అవుట్‌సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు పెంచాలంటూ వినతిపత్రం ఇచ్చారు. బుధవారం ఆలయ ఈవో తిమ్మానాయుడు, ఛైర్మన్ చుండూరి మురళి సుధాకర్ రావును కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తమ వేతనాలు రూ.18,500లకు పెంచాలని కోరారు. ప్రస్తుతం తమకు రూ.15,000లు మాత్రమే వస్తున్నాయని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వేణు, నాగరాజు, శ్రీనివాసరావు, సురేష్, చందు, సాయి, కమలాకర్, అశోక్, తదితరులు ఉన్నారు.



## సెకండ్ సెమిస్టర్ పుస్తకాలు పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన సెకండ్ సెమిస్టర్ పుస్తకాలు ఎమ్మార్సీ వచ్చేయి. మండలంలో మొత్తం 75 పాఠశాలలకు సంబంధించి పుస్తకాలు వచ్చినట్లు డిప్యూటీ డీఈఓ గంగాధర్ తెలిపారు. ఒకటి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న 5859 మంది విద్యార్థులకు వీటిని అందజేయనున్నారు. నేటితో మండలంలోని అన్ని పాఠశాలలకు పుస్తకాల పంపిణీ పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 కేవీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.



## మండల పరిషత్ కార్యాలయంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సమైక్య కోశాధికారి కట్టాజ్యోతి అధ్యక్షతన గ్లోబల్ హ్యాండ్ వాష్ డే నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీడీవో సాతులూరి వెంకట రమణ హాజరై కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి మరియు మహిళలకు గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ఆవశ్యకతను వివరించారు.తదనంతరం వెలుగు ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ హ్యాండ్ వాష్ డే సెవెన్ స్టెప్స్ డెమో పద్ధతిలో అందరికీ చూపించారు.ఈ కార్యక్రమంలో సిసిలు దాసరి హనోక్,పోనుగోటి నరేంద్ర,కొలక లూరి రజనీకుమారి,అకౌంటెంట్ బత్తుల శిరీష,వివోఏలు, వివోలు,అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలి

నగరం, మేజర్‌న్యూస్: మండ లంలోని ప్రతి గ్రామంలో పరిశుభ్రత కాపాడేందుకు చెత్త సేకరణ కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని స్థానిక ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతా కార్మికులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వీధులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది చర్యలు తీసికోవాలని ఆయా పంచాయితీ కార్యదర్శుల ను ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి చెత్త సేకరణ కేంద్రానికి తరలించాలని, తద్వారా ఆదాయం పొందవ చ్చన్నారు.



స్వచ్ఛతా కార్మికులకు తడి, పొడి చెత్త వేరు చేయడం, చెత్త సేకరణ కేంద్రాల్లో నిల్వ చేయడం, వీధులను శుభ్రంగా ఉంచడం లాంటి అంశాలపై అవగాహన కల్పించాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో ఆయా పంచాయితీ కార్యదర్శులు, స్వచ్ఛతా కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్కేటింగ్ బాల్ నేషనల్‌కు ఎంపికైన విద్యార్థులు

కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరులోని పోలీస్ స్టేషన్లో సాయంత్రం ఐదు గంటలకు స్కేటింగ్ బాల్ రాష్ట్రస్థాయిలో ఆడి నేషనల్‌కు ఎంపికైన కొల్లూరులోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులైన గరిక రిత్విక్, మునిపల్లి పునీత్ లను బుధవారం కొల్లూరు ఎస్సై జానకి అమరువర్దన్ అభినందించారు. అదేవిధంగా వాళ్ల తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై జానకి అమరవర్దన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు నేషనల్ స్థాయికి ఎంపికవటం అభినందనీయమ న్నారు. ఇలాంటి



పోటీల్లో గెలుపొందాలంటే తల్లిదం డ్రులు పాఠశాల లు సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్ ఫ్రంట్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత కుమార్ రాజన్, స్కేటింగ్ కోచ్ రాకేష్ తల్లిదండ్రులు, ఎంపికైన విద్యా ర్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో టిడిపి నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ అక్రమాలను అరికట్టేందుకు ఇటీవల రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులను బుధవారం మండలంలోని గుంతచెన్నంపల్లె, వెంకటాయచెరువు గ్రామాల్లో మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేసి అవినీతి అక్రమాలకు తావులేకుండా రేషన్ సక్రమంగా అందించడానికి ప్రభుత్వం స్మార్ట్ కార్డులు అందజేసినట్లు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించి



ప్రజాసంక్షేమ ప్రభుత్వంగా నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, దాసరి మల్లికార్జున, తోట శ్రీరాములు, పోకల మాల్యాద్రి, కొత్త తిరపతయ్య, పోకల మాలకొండయ్య, బోయిన మాలకొండయ్య, బోయినరాయుడు, ఆర్.వి, డీలరు శ్రీను, కొత్తబాబు, కోటగిరి వెంకటేశ్వర్లు, డి.ఆదినారాయణ, చీపి శ్రీను, రమణారెడ్డి, స్థానిక నాయకులు, రేషన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీలు

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వాహనాలను మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రంగారావు తనిఖీ చేశారు. ఈసందర్భంగా వాహనదారులకు ముఖ్యమైన సూచనలు చేశారు. అనంతరం అధికారి మాట్లాడుతూ వాహనాలలో తప్పనిసరి గా పత్రాలు ఎప్పుడూ ఫోర్సులో ఉంచుకోవాలి, ప్రయాణ సమయంలో తప్పకుండా సీటు బెల్టు ధరించి వాహ



నాలు నడపాలి, అధిక లోడు అధిక పాసింజర్లను వాహనాల్లో ఎక్కించరాదని అన్నారు.



## సిపిఆర్ విధానంతో ప్రాణాలు కాపాడొచ్చు

అద్దంకి, మేజర్‌న్యూస్: అకస్మాత్తుగా కుప్పకూలుతున్న వ్యక్తులను సిపిఆర్ విధానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని యు పి హెచ్ సి ఇన్చార్జి డాక్టర్ అంజమ్మ అన్నారు. పట్టణంలోని బలిజ పాలెం సచివాలయం వద్ద బుధవారం సిపిఆర్ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను ఎలా కాపాడుకోవచ్చు ప్రదర్శన చేసి చూపించారు. సచివాలయ సిబ్బంది, స్థానిక మహిళలు ఉన్నారు.



## పాఠశాలలో 'హ్యాండ్ వాషింగ్ డే'

అద్దంకి, మేజర్‌న్యూస్: హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా అద్దంకిలోని గురకాయపాలెం పాఠశాల వద్ద చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి వైద్యాధికారిని అంజమ్మ పాల్గొన్నారు. విద్యార్థులకు చేతులు పరిశుభ్రం చేసుకోవడం గురించి వివరించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడంలోని ప్రాముఖ్యతను గురించి అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో గం గాధర్‌రావు, ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

కొండేపి, మేజర్‌న్యూస్: గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మండలంలోని ముప్పవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి మాట్లాడుతూ చేతులు శుభ్రంగా లేకపోతే వచ్చేటువంటి వ్యాధుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామాజనేయులు గ్రామపంచాయతీ సర్పంచ్ పాఠశాల ఉపాధ్యాయులు కెయియన్‌బిచారి, ఎల్‌వి ప్రసాద్, శివశంకర్ జ్వాలలక్ష్మి, శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి కె.రత్నప్రభ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# అట్టహాసంగా మాగుంట జన్మదిన వేడుకలు

ఒంగోలు కార్యాలయంలో అభిమానుల మధ్య కేక్ కటింగ్

మాగుంటకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

మంత్రి డాక్టర్ స్వామి, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు, ప్రముఖులు, పార్టీ నేతలు

భారీగా తరలివచ్చిన మాగుంట అభిమానులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం అట్టహాసంగా జరిగాయి. ఒంగోలులోని రామ్ నగర్ 2వ లైన్‌లో మాగుంట కార్యాలయంలో బర్త సంబరాలు అంబరాన్ని అంటాయి. అభిమానులు ఏర్పాటు చేసిన బర్తడే కేక్‌ను మాగుంట కట్ చేశారు. మాగుంటతో పాటు ఆయన తనయుడు మాగుంట రాఘవరెడ్డి, మాగుంట నిఖిల్ బాబులు ఉన్నారు. అనంతరం



మాగుంటకు పుష్ప గుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి మాగుంట అభిమానులు, ప్రజాప్రతినిధులు, నేతలు, ప్రముఖులు హాజరై మాగుంటకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయకుమార్, దర్శి టిడిపి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ, బాచిన చెంచు గరటయ్య, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, కంది రవిశంకర్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, అయినాబత్తిన ఘన శ్యాం, తాతా ప్రసాద్, కుప్పా రంగసాయి, బెల్లం సత్యనారాయణ, సరస్వతి సంస్థల అధినేత రమణా రెడ్డి, ఆత్మకూరి బ్రహ్మయ్య, కండే శ్రీను, శ్రీపతి ప్రకాశం, నరసింహం, కూరపాటి శ్రీనివాస్‌రావు, జిల్లా అధికారులు తదితర నాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో మాగుంట అభిమానులు రావడంతో కార్యాలయంలో జనంతో కిక్కిరిసింది.











# నా బిడ్డను ఆశీర్వదించండి

రాబోయే ఎన్నికల్లో ఒంగోలు ఎంపిగా రాఘవరెడ్డి పోటీ

ప్రకాశం జిల్లా ప్రజల ఆశీస్సులతోనే ఇన్నాళ్ళు ప్రజా జీవితంలో మాగుంట కుటుంబం

నా రాజకీయ వారసుడు రాఘవరెడ్డికి కూడా జిల్లా వాసులు అండగా నిలవాలి

నా జీవిత కాలం ప్రజా సేవలోనే ఉంటానని స్పష్టం

జన్మదిన వేడుకల్లో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కీలక వ్యాఖ్యలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నా జీవితాంతం ప్రజా సేవలో ఉంటా...వచ్చే ఎన్నికల్లో నా రాజకీయ వారసుడు మాగుంట రాఘవరెడ్డి ఒంగోలు ఎంపిగా పోటీ చేయనున్నట్లు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రకటించారు. బుధవారం మాగుంట కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో మాగుంట కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు తరాలు నుండి మాగుంట కుటుంబానికి ప్రకాశం ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. 1991వ సంవత్సరంలో స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రకాశంలో రాజకీయ రంగ ప్రవేశం చేసి ఎంపిగా పోటీ చేశారు. ఆయన మరణాంతరం ఆయన సతీమణి మాగుంట పార్వతమ్మ ఎంపిగా పోటీ చేశారు. తదనంతరం తాను ఐదు పర్యాయాలు పోటీలో ఉన్నట్లు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని ఎంపి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సూచన మేరకే తాను పోటీలో నిలిచానని, అప్పుడే రాఘవరెడ్డి పోటీ చేయాల్సి ఉందన్నారు. తన వయస్సు రిత్యా తాను ఆరోగ్యంగా ఉన్ననాళ్ళు ప్రజా సేవలోనే ఉంటానని తెలిపారు. ప్రకాశం జిల్లాకు మాగుంట కుటుంబానికి మధ్య విడదీయలేని బంధం ఉందన్నారు. మమ్మల్నీ ఆశీర్వదించినట్లు తన కుమారుడిని కూడా ప్రకాశం ప్రజలు ఆశీర్వదించాలని, రానున్న ఎన్నికల్లో ఎంపిగా గెలిపించాలని ఈ సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు.

## దేవాలయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని దేవాలయాల అభివృద్ధితో పాటు ఆ దేవాలయాల ప్రాశస్త్యం, చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జాతర్లు, ఉత్సవాలు గురించి ప్రజలకు తెలిసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరెట్లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, దేవాదాయ శాఖ అధికారులతో సమావేశమై ఆ శాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై అసిస్టెంట్ కమీషనర్, జిల్లా కలెక్టర్‌కు వివరిస్తూ జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలో మొత్తం 1,001 దేవాలయాలు, సత్రాలు వున్నాయని, అందులో 12 పురాతన మరియు చారిత్రక దేవాలయాలు ఉన్నాయని, 38,866.95 ఎకరాల భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉందని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని దేవాలయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రుపొందించాలన్నారు. జిల్లాలో దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ పానకాల రావు, సుపరింటెండెంట్ శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల




HAPPY
BIRTHDAY
BOSS
చందోలు మణికంఠ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం
ఆర్గనైజింగ్ సెక్రటరీ



## నాభిశిల ప్రతిష్టలో గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి కరుణకృపా కటాక్షం తో ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు, క్షేమంగా ఉండాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పూజల నిర్వహించారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో బుధవారం నాభిశిల ప్రతిష్టకాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీచక్ర ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ – డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు తీసుకున్నారు. దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, పసుపుగల్లు గ్రామ టిడిపి నాయకులు పిచ్చిరెడ్డి, సుబ్బారెడ్డి, క్లస్టర్లు, యూనిట్/ బూత్ ఇంచార్జిలు, ముండ్లమూరు మండలం, నియోజకవర్గంలోని కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అణగారిన కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధ వారం సాయంత్రం చీమకుర్తి పట్టణంలో ఖాదర్ బాషా అనాధ వృద్ధాశ్రమంలో మాజీ భారత రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంకు జేఏసి అధ్యక్షులు బండ్ల కొండలరావు అధ్యక్షత వహించారు. జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు,షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ... భారత క్షిపణి పితామహుడై భారతదేశ సాంకేతిక పరిజ్ఞాన సౌలంబనకు శ్రీకరం చుట్టిన మహోన్నత గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ గారు, యువతకు స్ఫూర్తి ఆదర్శం ఆయన చేసిన సేవలు అని ఈ సందర్భంగా ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా కవి పిన్నికి శ్రీనివాసరావు,జేఏసీ మాజీ అధ్యక్షులు కోటా రాములు, జేఏసి ఉపాధ్యక్షులు దగ్గు సిద్దయ్య,కార్యదర్శి ఆత్మాల దావీదు,షేక్ జంషీర్ కోశాధికారి పాలపర్తి శ్రీకాంత్, జేఏసి నాయకులు దొంతు సోమయ్య,వేమా కోటేశ్వరావు, వెంకట్రావు పోకూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో వేటపాలెం మండల ప్రాథమిక పాఠశాల, సర్వోదయ కాలనీ విద్యార్థులు, పెద్దలకు చేతులు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, వారికి సబ్బులు, వాటర్ బాటిల్, పౌష్టికాహారం అందించడం జరిగినది. అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న తనం నుండే చేతులు బాగా కడుక్కొని ఆహారం తీసుకోవడం అనేది అలవరచుకోవాలని, ఇది కొంత ప్రాంతం వెనకబడిన ప్రాంతము అయినందున త్రాగు నీరుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నున్న శివ ప్రసాద్ రావు, శరత్ బాబు, లక్ష్మణ్, శ్రీమన్నారాయణ, ప్రధాన ఉపాధ్యాయరాలు డి.శివ పార్వతి, గిరిజ, నరసింహ రావు, కోడె రంగారావు, జయశ్రీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చేతులు పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆనందం

### 'గ్లోబల్ హ్యాండ్ వాష్ డే'లో డిఈవో కిరణ్‌కుమార్







ఒంగోలు, మేజర్‌న్యూస్: చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడంతోనే మనకు ఆరోగ్యం, ఆనందం అని జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ, విజయ వాణి చారిటబుల్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ అధ్యక్ష వహించారు. చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా జీవితంలో నిజమైన హీరోలుగా మిగిలిపోతారని అన్నారు. ఆరోగ్యం ఆనందం అభివృద్ధి అనేది పరిసర పరిశు భ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా కలిగి ఉండడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలియజేశారు. కనెక్షన్ క్రమశిక్షణతో జీవితాన్ని ముందుకు నడిపించాలంటే ఆరోగ్యం తో మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రజలు చైతన్యవంతులై సమాజానికి అవసరమైన విద్యను వివేకాన్ని అందించాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా డి వార్మింగ్ టాబ్లెట్లు వేసుకోవాల్సిన అవసరం రాదు అన్నారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి ప్రసంగం అనంతరం ఏర్పాటుచేసిన సెల్ఫీ స్టాండ్‌లో హాజరైన విద్యార్థులు మహిళలు పోటీలు పడి సెల్ఫీలు తీసుకొని వాటిని వాట్సప్ గ్రూపులలో తమ స్నేహితులకు బంధువులకు పంపడం ప్రత్యేకతగా నిలిచినది. ఈ కార్యక్రమంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వీరభద్రుడు, స్టెప్, యూత్ స్పోర్ట్స్ జిల్లా అధికారి శ్రీమన్నారాయణ, జిల్లా ఉమన్ చైల్డ్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ, విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ టి. రంగారావు, వాష్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. శ్రీనివాసరావు, ప్రోగ్రాం ప్రతినిధి కె. మరియు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పేస్‌లో 'పిసిబి డిజైన్‌పై సాంకేతిక వర్క్‌షాప్



టంగుటూరు, మేజర్‌న్యూస్: వల్లూరు సమీపం లోని పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం ఈఈఈ విద్యార్థుల కోసం పిసిబి డిజైన్‌పై రెండు రోజుల ప్రత్యేక సాంకేతిక వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రధాన వనరుల వ్యక్తిగా బి. వెంకట సుమంత్ పాల్గొన్నారు. ఆయన విద్యార్థులకు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ యొక్క ప్రాథమిక సూత్రాలు, డిజైన్ పద్ధతులు మరియు ఎలక్ట్రానిక్ సర్క్యూట్ల రూపకల్పన విధానంపై సవివరంగా అవగాహన కల్పించారు. ఆయన మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రాక్టికల్ సెషన్ల ద్వారా తమ స్వంత సర్క్యూట్ డిజైన్‌లను రూపొందించి, ప్రోటోటైప్ రూపంలో పరీక్షించే అనుభవాన్ని పొందారు. ఈ సందర్భంగా సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఇటువంటి సాంకేతిక వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో ఆచరణాత్మక పెంపొందించడం లో కీలకపాత్ర పోషి స్తాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కెమూర్తి మాట్లాడుతూ ఇటువంటి సాంకేతిక వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతి బి. నాగరాజు, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ కె. నరేష్, అధ్యపక బృందం పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారుల సమస్యలను పరిష్కరించాలి



చీరాల రూరల్ మేజర్‌న్యూస్: చీరాల మండలం గవినివారిపాలెంలో గొర్రెల పెంపకం దారులతో చీరాల వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గొర్ల పెంపకం దారల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ గవిని వారి పాలెం పంచాయితీలో పశు వుల ఆసుపత్రికి పర్మినెంట్ డాక్టర్ లేడని అదేవిధంగా కావూరువారిపాలెం దేవి నూతల, పిట్టు వారి పాలెం పంచాయితీ అన్నిటి కలిపి హాస్పిటల్ ఉంది అయితే అందులో డాక్టర్ లేకపోవడం వలన ఉండుటవలన గొర్రెల పెంపకం దారులు పశువులు పెంపకం దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గొర్ల పెంపకం దారులైతే గాలికుంటు వ్యాధి సోకే ఒక్కో రైతుకు ఐదు నుంచి పది గొర్రెల వరకు చనిపోయినవని చెబుతున్నారని చెప్పారు. ప్రభుత్వ అధికారులు వెంటనే ఒక పర్మినెంట్ డాక్టర్ నియమించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## మంచి స్పర్శ - చెడు స్పర్శలపై అవగాహన

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డిపాలెం విజేత పబ్లిక్ స్కూల్ నందు చందోల్ ఎస్సై మర్రి వెంకట శివకుమార్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్కిల్ సిఐ హరికృష్ణ సూచనలతోవిద్యార్థులకు మంచి స్పర్శ చెడు స్పర్శ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లా డుతూ మత్తు పదార్థాలు వాడటం వలన వచ్చు దుష్ప్రభావాల గురించి తెలియ జేస్తూ అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కానిస్టేబుల్ సుబ్బారావు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ స్టూడెంట్స్ డే

### వృద్ధులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: వరల్డ్ స్టూడెంట్స్ డే సందర్భం గా వలపర్ల హైస్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు తానికొండ రత్నకుమార్ స్థానిక అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, స్వీట్స్, సోప్స్, పేస్ట్‌లు, బ్రష్‌లు, కొబ్బరి నూనె, అద్దాలు దువ్వె నలు పంపిణీ చేసి అనంతరం అన్నదానం చేశారు. ప్రతిసారి ఏదో ఒక సందర్భముగా వృద్ధులకు అన్నదానంతో పాటు వారికి ఉపయోగపడే వస్తువులను కూడా అందజేస్తున్న రత్న కుమార్ మాస్టర్‌కు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీహర్షిణీ డిగ్రీ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలు శ్రీహర్షిని డిగ్రీ కళాశాలలో బుధవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని వరల్డ్ విద్యార్థుల దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో శ్రీహర్షిని విద్యాసంస్థల డిఇన్ దాడి ఆంజనేయులు ముఖ్యఅతిథులుగా పాల్గొని మట్లాడారు. భారతదేశానికి రాష్ట్రపతిగా సైంటిస్టుగా విశేష సేవలు అందించారు. ఆయనను మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీహర్షిని జూనియర్‌కళాశాల ప్రిన్సి పల్ రమేష్, డిగ్రీ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని డాక్టర్ అబ్దుల్ కలాం సేవలను కొనియాడారు.

# ఆక్వా పార్కు నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాకలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బుధవారం నిజాంపట్న సందర్శించారు. ముందుగా దిండి పంచాయితీ పరిశవారిపాలెంలోని సముద్రతీరంలో 282 ఎకరాలలో నిర్మాణాలు జరుగుతున్న ఆక్వా పార్కు మరియు టూరిజం పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత నిర్మాణ దశలో ఉన్నవి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మట్టి రోడ్లు వేసి జంగిల్ క్లియర్ చేశామని కాంట్రాక్టర్ చెప్పటంతో పనులు వేగవంతం చేసి ఒక్క సంవత్సరంలోపు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం నిజాంపట్నం హార్బర్ లోని రూ 451 కోట్లతో చేపట్టిన రెండవ దశ జట్టి నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. జట్టి నిర్మాణ పనులు ఎప్పటికీ పూర్తి చేస్తారు పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బోట్లు నిలుపుదలకు చిన్న చిన్న పనులు ఉన్నాయని ముందుగా ఆ పను లు చేయాలని లేకుంటే బూట్లు నిలుపుదల చేయటం ఇబ్బందిగా ఉందని కాంట్రాక్టర్లకు చెప్పినప్పటికీ వారు పట్టించుకోవటంలేదం అంటూ అగ్నికుల క్షత్రి య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకురాగా ఆ పనులను చేపట్టి హార్బర్ జెట్టి నిర్మాణ పనులను వేగ వంతం చేయాలని అధికారు లను ఆయన ఆదేశించారు. ఆయన వెంట రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి, తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, పిషరీష్ జెడి నాయక్, డిడి గాలిదేవుడు, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, మోపిదేవి శ్రీనివాసరావు, ఫైబర్ బోట్లు యూనియన్ అధ్యక్షుడు నాయుడు గోపి, నరసింహమూర్తి నాయుడు, నిజాంపట్నం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్ బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## మాగుంటకు పుట్టినరోజు కాశీనాథ్ శుభాకాంక్షలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని మాగుంట కార్యాలయం నందు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, శివ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## వర్ధంతి వేడుకల్లో కదిరి పార్ధసారధి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: బుధవారం మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో ఇరగని వెంకటనరసయ్య వర్ధంతి వేడుకల్లో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి, పలువురు పాల్గొని వెంకటనరసయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్ధసారధి, కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల చైర్మన్ ఇరగని చలపతిరావు, కదిరి రమణయ్య, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, పలువురు కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ



చీరాల, మేజర్‌న్యూస్:చీరాల మండలం లోని రామకృష్ణ పురం లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు ప్రభుత్వ మెడికల్ కాలేజి లపై కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న పిపిపి విధానంపై వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ... ఈ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై అవలంభి స్తున్న పిపిపి విధానం సరికాదని అన్నారు.దాని వలన సగటు మానవునికి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స, ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్య దూరమవుతుందని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ వైద్య కళాశాలలను కట్టబెడుతుందని అన్నారు. అందుకే దీనికి వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజక వర్గంలో మన కార్యకర్తలతో కోటి సంత కాల సేకరణ చేపట్టామని, ఈ కార్యక్రమంలో భాగం గా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని, ముందుగా మొదటి సంతకం నేనే చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో జైసన్ బాబు,గవిని శ్రీను,కీర్తి వెంకట రావు, కంపా అరుణ్,హచ్ రమేష్,రాజు వెంకటేశ్వర రెడ్డి, బొడ్డు సుబ్బారావు, సాధు రాఘవ,రమణా రెడ్డి, సీతా మహాలక్ష్మీచిన్ని లీలదర్, చీమకుర్తి బాలకృష్ణ,కబీర్,యాతం మేరీ బాబు,ఖాదర్, పి.శ్రీనివాస రెడ్డి,సాంబి రెడ్డి,అంకాల రెడ్డి, బిట్ర శ్రీనువాస రావు,దంతం వెంకట సుబ్బారావు, ఆవుల కొండలు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకార బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో12 తీర ప్రాంత జిల్లాలలో సముద్రంలో చేపల వేట లేదా ఇలాంటి కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్న 1.55 లక్షలకు పైగా మత్స్యకార కుటుంబాల నుండి 2025 సంవత్సరం మత్స్యకార గణన సేకరిస్తున్నట్లు ఫిష్ కాన్ ఆర్గనైజర్ కృష్ణాజిల్లా డైరెక్టర్ పీతా సాయిబాబు తెలియజేశారు. ఈ సర్వేలో మొత్తం డేటా పక్రియ డిజిటల్ పద్ధతిలో జరుగుతుందని అన్నారు. ఈ సందర్భముగా బుధవారం నిజాంపట్నం హార్బర్ కి వచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో బ్రోచర్ను విడుదల చేయించారు. ఆర్డీవో రామలక్ష్మి, ఫిషరీస్ జెడి నాయక్, డిడి గాలి దవుడు, తాసిల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి, టిడిపి నాయకులు జడటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, మోపిదేవి శ్రీనివాసరావు, నాయుడు గోపి, నాయుడు నరసింహమూర్తి, ఖాదర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలపై అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులోని సాయి ఉన్నత పాఠశాలలో సిడిపిఓ మాధవి లత అధ్యక్షతన బాల్య వివాహాలపై విద్యార్థినులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే ఇబ్బం దులు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రయోజనాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ప్రతి విద్యార్థిని పరిశుభ్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే.రమాదేవి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గిద్దలూరు పట్టణంలోని పలువురు మహిళలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రోఫిషనల్ మహమ్మద్ ఫౌజన్, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శాణేశా వలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాలఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు లోక్కు రమేష్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, మండల, పట్టణ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.




## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే: జిల్లా వైద్యాధికారిణి

బాపట్ల , మేజర్‌న్యూస్: వైద్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్స్ ఎ ఎన్ యమ్స్, ఆషా వర్కర్స్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ వద్ద నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారిణి విజయమ్మ మాట్లాడుతూ...గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ భోజనం చేసే ముందు చేతులు కడుకోవాలని మన చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని చేతులు కడుక్కోకుండా ఆహారం సేవిస్తే రోగాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో డీఈఓ డిఎంహెచ్వో, ఎంఈఓ, డాక్టర్, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్స్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాని పర్యటన కీలక మలుపు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన అభివృద్ధిలో కీలక మలుపు అవుతుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం కర్నూలు పర్యటనను విజయవంతం చేయాలని దర్శి టిడిపి పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ బుధవారం పిలుపునిచ్చారు. రాయలసీమ వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి ప్రారంభించటం మనకెంతో గర్వంగా ఉందన్నారు. కేంద్రంలోని డబల్ ఇంజన్ సర్కార్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతో మేలు చేస్తుందని ఆమె వివరిం చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక నూతన పాలసీలు సంక్షేమ కార్యక్రమా లతో రాష్ట్రానికి పెద్ద ఎత్తు న మేలు జరుగుతుందని తెలిపారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసుకునేందుకు ఢిల్లీలో మంగళ వారం ఒప్పందం చేసుకోవడం ఇది ఒక చారి త్రాత్మకమన్నారు. కర్నూలులో 280 కోట్లతో ట్రాన్స్మిషన్ వ్యవస్థకు శంకుస్థాపన ప్రధాని మోడీ చేతుల మీదగా జరగనుందన్నారు. 4, 920 కోట్లతో ఓర్వకల్లు ఉత్పత్తి పారిశ్రామిక కారిడార్ పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.




## పరిశుభ్రత మన నిత్యజీవితంలో ఒక భాగం: గౌరీఅమర్నాథ్

చీరాల మేజర్‌న్యూస్: చీరాల మున్సిపల్ కార్యాలయంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా మెప్మా డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేతులు శుభ్రం పరుచుకుంటూ మనం అందరం ఆరోగ్యం గా ఉండే విధంగా అవగాహన చేస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు మాద్దలూరు గౌరీ అమర్నాథ్ పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, డి రఘురాం, ఏఈ రవికుమార్, టిపిఓ శ్రీనివాసరావు, మెప్మా సిఎమ్ఎమ్ కొండయ్య మెప్మా సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఆశయాలను యువత కొనసాగించాలి

చుండూరు,(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్రంలోనీ యువకులందరూ మిస్సైల్ మాన్ ఫార్మర్ ప్రెసిడెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగించాలని సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ట్ కెరీర్ మరియు మెంటల్ హెల్త్ కౌన్సిలర్ గంటా ఇందిరా ప్రియదర్శిని అన్నారు. బుధవారం చుండూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.




## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సుజాత అధ్యక్ష తన మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కలాం గొప్పతనాన్ని అతని జ్ఞానాన్ని అందరూ అలవర్చుకొని గొప్ప వాళ్ళు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం విజయవంతం చేశారు.


జన్మదిన శుభాకాంక్షలు
మా పెద్దాయన
శ్రీ శిద్దా రాఘవరావు గారి తనయుడు
యువ పారిశ్రామిక వేత్త, మా డైనమిక్ లీడర్
శ్రీ శిద్దా సుధీర్ కుమార్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ శిద్దా సుధీర్‌కుమార్ గారు
యువ పారిశ్రామికవేత్త
ఉప్పుటూరి కృష్ణారావు, M.B.A

# చేతుల శుభ్రతతోనే ఆరోగ్యానికి భద్రత



కొమరోలు, మేజర్‌న్యూస్: సబ్బుతో చేతులు శుభ్రత ఆరోగ్యానికి ఉన్నత భద్రత అని గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా స్థానిక ఎంపీడీవో ఎస్ సత్యం బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక డిప్యూటీ ఎంపీడీవో జె సిహెచ్ చెన్నారావు, కళాశాల ప్రిన్సిపాల్ సద్గుణ రావ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివనాగేశ్వరరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈఓ ఆవులయ్య, గ్రామ సచివాలయం సిబ్బంది,కళాశాల, పాఠశాల విద్యార్థులతో కలిసి గ్లోబల్ హ్యాండ్ వాష్ డేను అన్ని గ్రామ పంచాయతీలు పాఠశాలలు లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం అంటే వ్యాధులను రాకుండా నిలువరించే టీకా వేసుకోవడం వంటిదని, అతి తక్కువ ఖర్చు తో కూడుకున్న ఆరోగ్య భద్రత విధానమని తెలియజేశారు. ప్రాముఖ్యంగా కళాశాల, పాఠశాల స్థాయిలో చేతులు పరిశుభ్రత కార్యక్రమాల ద్వారా విద్యార్థుల హాజరును పెంచడం, అనారోగ్య సెలవులను తగ్గించటం, చురుకుగా పిల్లలు చదువుకోవడానికి తోడ్పడడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం చేతులు శుభ్రత పాటించకపోవడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయడం, ఏ ఏ సమయంలో సబ్బు తో చేతులు కడుక్కోవాలి, చేతులను పరిశుభ్రం గా ఉంచుకొని పద్ధతులు తెలియచేస్తూ, చేతులు పరి శు భ్రతకై ప్రతిజ్ఞను చేపించడం జరిగింది. కార్యక్ర మం లో స్థానిక పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ రెడ్డి,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కళాశాల సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోవిలంపాడులో స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ప్రభుత్వం ఇటీవల నూతనంగా తయారుచేసిన స్మార్ట్ రేషన్ కార్డులను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు బుధవారం పంచాయతీ టిడిపి అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి అధ్వర్యంలో పలువురు నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భ ంగా నాయకులు మాట్లాడుతూ లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించడానికి అదేవిధంగా ఎటువంటి అవినీతి అక్రమాలు జరగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు విశ్వసనీయత పారదర్శక పాలనకు నిదర్శనంగా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్నట్లు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అమడసాని బాలకేశవరెడ్డి, డి.మోహనరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, డి.పిచ్చిరెడ్డి, షేక్ రజ్జాక్, చోడా ఆదినారాయణ, పొలారపు గురవయ్య, పి.నారాయణరావు, దొనపాటి నరసింహులు, వాడకొప్పు సత్యం, సిహెచ్.బాలకాశయ్య, కాశీనాథ్, బాషా, స్థానికులు ఉన్నారు.



## అబ్దుల్ కలాం జయంతిలో ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ భారత రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని త్రవ్వకాలవ దగ్గర ఉన్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతిగా కలామందించిన సేవలను గురించి ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రేయ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల్లో సురక్ష యాప్ ద్వారానే విక్రయించాలి



దర్శి, మేజర్‌న్యూస్: సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతనే విక్రయించాలని దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు కోరారు. దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని అన్ని మద్యం షాపుల యొక్క లైసెన్స్ దారులతోను, వారి మద్యం షాపులలో పనిచేసే నౌకర్ నామాలతోను బుధవారం దర్శి ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస రావు స్టేషన్ ఆవరణలో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన 'ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్షా యాప్' ద్వారా మద్యం సీసాల పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను సదరు యాప్ ద్వారా స్కానింగ్ చేసిన తరువాతనే వినియోగదారులకు అమ్మవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. వినియోగదారులు సదరు యాప్ ద్వారా మద్యం సీసాను స్కాన్ చేసి వెంటనే తెలుసుకొనవచ్చును. దీని ద్వారా వినియోగదారులకు ఎలాంటి అపోహలు లేకుండా నాణ్యమైన మద్యమును పొందవచ్చును అని తెలియజేసినారు. ఈ సురక్ష యాప్ వాడకమునకు సంబంధించి లైసెన్సు దారులకు మరియు నౌకరునామా దారులకు శిక్షణా తరగతిని నిర్వహించి యాప్ వాడు విధానమును తెలియపరచి వారి సందేహాలను నివృత్తి చేయటము జరిగినది. ప్రతి మద్యం షాపు నందు యాప్ ద్వారా స్కాన్ చేసిన తరువాత మాత్రమే అమ్మకాలు జరపాలని కోరారు. అదేవిధముగా అనధికార మద్యం షాపులకు ఎట్టిపరిస్థితులలోను మద్యం సరఫరా చేయకూ డదని మద్యం వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశారు.



## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: గత నెల 19, ఈ నెల 8, 9,10 తేదీలలో పందిళ్ళపల్లి, కొలలపూడి, ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, చీరాల డివిజన్ స్థాయి ఆటల పోటీలలో వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలియజేశారు. అథ్లెటిక్స్ లో అండర్ -14 విభాగంలో వైష్ణవి, రోజా, అండర్ -17 విభాగంలో వైష్ణవి, లాస్య, యమున, యశస్విని లాంగ్ జంప్, హైజంప్, హేమర్ త్రో,100, 200,1500 మీటర్స్ పోటీలలో, కబడ్డీలో అండర్ -17 విభాగంలో గాయత్రి, హిమబిందు, లాస్య, అండర్ -14 విభాగంలో వైష్ణవి, నస్రిన్, వాలీబాల్ అండర్ -17 విభాగంలో గాయత్రి, హిమబిందు, అండర్ -14 విభాగంలో వైష్ణవి, నస్రిన్, యోగా అండర్ -17 విభాగంలో కావ్య, లావణ్య, ఆసిఫ, అండర్ -14 యోగాలో చాందిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, పీఈటీలు జె. దేవభిక్షం, జె.శ్రావణిలకు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# సూపర్ సిక్స్ కంటే నవరత్నాలే హిట్



మార్కాపురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కంటే వైసీపీ ప్రభుత్వ హయాంలో దిగ్విజయంగా అమలైన నవరత్న పథకాలు సూపర్ హిట్ అయి ప్రజల మనస్సులలో 100శాతం సక్సెస్ అయ్యాయని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ నవరత్న పథకాలు సూపర్ హిట్టు అయ్యాయనే!అభిప్రాయంతో ఉన్న రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ ఎన్నికల ప్రచారం కోసమేనని ప్రజలు గ్రహించారాని ఆయన తెలిపారు. కూటమి సర్కార్ ఇచ్చిన హామీల భ్రమలో నుంచి బయటికి వస్తున్న ప్రజలు వైసిపి వైపు మొగ్గ చూపుతున్నారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వెల్లడించారు. ప్రజాక్షేత్రంలో వైసీపీకి వస్తున్న ఈ ప్రజాధరణను చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన విమర్శించారు. త్వరలోనే కూటమి సర్కార్కు మంగళగిరి మాన్యాలు తప్పవని ఆయన జోష్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించకుండా అధికారం ఉంది కదా అని అహంకారంతో మాట్లాడితే వైసీపీ చూస్తూ ఊరుకోదని, ప్రజలకు అండగా నిలుస్తామని వైసీపీ నేత గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు.



## అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మసీద్ సెంటర్లోని అసిఫ్ అలీ ప్రైమరీ ఉర్దూ అండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అబ్దుల్ కలాం విగ్రహ సాధన కమిటీ మరియు అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొని అబ్దుల్ కలాం గనివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పెన్సిళ్లు పెన్నులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అమర్నాథ్ గారు మాట్లాడుతూ గొప్ప దేశభక్తుడు గొప్ప శాస్త్రవేత్త మాజీ రాష్ట్రపతి అయిన అబ్దుల్ కలాం గారి జీవితం చాలా గొప్పదని కొనియాడారు. కమిటీ సభ్యులు షేక్ రియాజ్ భాషా, సయ్యద్ బాబు, షేక్ సలాం, షేక్ లాల్ అహ్మద్, షేక్ మొహిద్దిన్, షేక్ సుభాని, షేక్ అలీ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు గారు వైస్ చైర్మన్ పొత్తూరు సుబ్బయ్య జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, బిజెపి నాయకులు తడవర్తి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై సెనగ విత్తనాలు పంపిణీ

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: రైతులు ఎవరైనా శెనగ పంట వేయద లుచుకున్న వారు ప్రభుత్వం తరుపున సబ్సిడీలో రావడం జరుగుతుంది శనగ విత్తనాలు సబ్సిడీ పోను రైతు వాటా కింద కేజీకి 58.5 రూ కట్టవాల్సి ఉంటుంది. కావలసిన రైతులు పొలం వేసే వారు వచ్చి ఆన్లైన్లో నమోదు చెపించుకొని సబ్సిడీ పోను రైతు వాటా ముందుగా కట్టాల్సి ఉంటుంది కావున కావలసిన రైతులు ఆధార్, పాస్ బుక్ తీసుకొని వచ్చి తీసుకొని వెళ్ళగలరు.

## సంఘం సభ్యుల ఆర్థిక నిర్వహణ సక్రమంగా ఉండాలి




టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరులో బుధవారం జరిగిన డ్వాక్రా సంఘాల అవగాహన ర్యాలీలో టంగుటూరు ఏ.పి.ఎం బొర్ర సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ సంఘం సభ్యుల యొక్క ఆర్థిక నిర్వహణ సక్రమంగా ఉండాలి అని మన డబ్బులు-మన లెక్కలు యాప్ ప్రభుత్వం తెచ్చింది అని తెలిపారు. ఈ యాప్‌లో సభ్యుల పొదుపులు, అప్పులు చెల్లింపుల వివరాలు ఎప్పటికీ అప్పుడు ఈ యాప్ ద్వారా సంఘాల సభ్యులు తెలుసు కోవచ్చు అని తెలిపారు. గ్రామ సంఘాల సహాయకులు అందరూ గ్రూప్‌ల స్టార్ట్ అప్ బ్యాలెన్స్‌లు రెగ్యులర్ మీటింగ్‌లు అదేవిధంగా లైవ్ మీటింగ్‌లు లోపాలు లేకుండా చెయ్యాలి తెలిపారు. ఈ యాప్ ప్రాముఖ్యత సంఘాల సభ్యులకి తెలియజేసే విధంగా గ్రామ సంఘాల సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలి అని కోరారు. విఓఏలు ఎక్కడ కూడా అలసత్వం లేకుండా పని చెయ్యాలి తెలిపారు. ఈ యాప్ గురించి సభ్యులకి తెలియజేయడానికి ఈ-నారి గుర్తించి వారికి మండలంలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ యాప్ ప్రాముఖ్యత తెలియజేయడంలో ఈ-నారి పాత్ర చాలా కీలకం తెలిపారు. అనంతరం మన డబ్బులు మన లెక్కలుకి సంబంధించిన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలోసీసీ మాధవరావు, సిసి వెంకట్రావు, శ్రీను, కోటేశ్వరీ,కవిత, ద్రాక్షయని, సిఆర్పిలు, విఓఏ పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని హెూలీ ఫేత్ స్కూల్ నందు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులర్పించడమైనది. ఈ కార్యక్రమానికి స్కూల్ కరెస్పాండెంట్ పి అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంతో పేదరికం నుండి దేశ అత్యున్నత స్థాయి నందుకొన్న మేధావి, ఇస్రో అంటే అబ్దుల్ కలాం గా క్షిపణి రంగంలో నిలిచిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని అలాంటి వారి జీవితాలను నేటి విద్యార్థిని విద్యార్థులు చదువుకోవాలని అరుణ్ కుమార్ అన్నారు. అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ భారతదేశ క్షిపణి పితామహుడు, మాజీ రాష్ట్రపతి,దృఢ సంకల్పానికి, నవీకరణకు,మానవత్వానికి జీవితాంతం చిరునామాగా నిలిచిన మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాంకి జేజేలు, జోహార్లు అని త్రిమూర్తులు అన్నారు. హెూలీ ఫెయిత్ స్కూల్ పూర్వ విద్యార్థులైన మన్నం సాయిరాం, మన్నం ప్రేమ్ చందు పేర్లతో వారి నాన్న గారైన మన్నం త్రిమూర్తులు అబ్దుల్ కలాం జ్ఞాపికను స్కూల్ కరెస్పాండెంట్ పి అరుణకుమార్ కి అందించడమైనది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ నాగరాజు, స్వాతి లక్ష్మి, తిరుపతయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## దేశానికీ మార్గదర్శకుడు అబ్దుల్ కలాం

చీరాల, మేజర్‌న్యూస్: భారతీయ శాస్త్రవేత్త, ఏరోస్పేస్ ఇంజనీర్ 11 వ భారతదేశ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక చీరాల గర్ల్స్ హైస్కూల్ నందు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించి మాట్లాడుతూ షార్ శాస్త్రవేత్తగా, షార్ రాకెట్ కేంద్రం ఏర్పాటుకు మార్గదర్శకముగా, భారత రాష్ట్రపతిగా గొప్ప హుందాతనాన్ని ప్రదర్శించి ఖ్యాతి గడించారని వారి స్ఫూర్తితో ఎంతోమంది శాస్త్రవేత్తలు గొప్ప గొప్పవా రు వారిని ఆదర్శంగా తీసుకొని జీవిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబ శివరావు, గోలి జగదీష్, పాలెపు సత్య శ్రీనివాస్, దోగుబర్తి సురేష్, గంజి పురుషోత్తం, విష్ణుమొలకల మధుబాబు, తేలప్రోలు నాగేశ్వరావు, మామిడాల సుబ్బారావు, షేక్ లాల్ అహ్మద్ తదితరులు, బి.జె.పి నాయకులు మువ్వల వెంకటరమణ, అవ్వారు హనుప్రసాద్, తడవర్తి చంద్ర, నాశిన మనీ గౌడ్, తదితరులు, జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు గూడూరు శివ రాం ప్రసాద్, కస్తూర్బా గాంధీ గర్ల్స్ హైస్కూల్ టీచర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.



## వరి పంటను పరిశీలన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జరుగుమల్లి గ్రామంలో కాకుమని వెంకట శేషయ్య వరి పంటలో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులందరికీ కూడా ఈ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని క్రిమి సంహాదిక మందులు వాడటంతో పంటలలో తయారుచేసి ఆహార ఉత్పత్తులను విషపూరితంగా మమతాయని మనుషుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసే భవిష్యత్తు తరాలను తొలగించవద్దని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయం ప్రధానమవుతుందని రైతులకు కూడా ముందుకు రావాలని ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబాలకు ఓదార్పు



వేటపాలెం, మేజర్‌న్యూస్: సముద్ర స్నానానికి వెళ్లి ఆదివారం నాడు అసువులు బాసిన కొత్తపేట వడ్డెర సంఘం చెందిన కోట గౌతమ్ అమ్మగారిని పరామర్శించి 50వేల రూపాయలు అలాగే కూచన రోషన్ తల్లిని కలిసి 50వేల రూపాయలు ఎమ్మెల్యే కొండయ్య తరపున సహాయం అంద చేస్తున్నామని కొండయ్య తనయుడు మద్దలూరి గౌరీ అమర్నాథ్ తెలుపుతూ, బిడ్డ చనిపోయిన దుఃఖంలో ఉన్న ఆ తల్లి పడుతున్న బాధ వర్ణనాతీతమని, ఈ పరిస్థితులలో మనసు దిటవు చేసుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్‌గా భావన వశిష్ట బాధ్యతలు





సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజలలో భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. కలెక్టరేట్ కు చేరుకున్న జిల్లా సంయుక్త కలెక్టర్‌కు బుధవారం ఘన స్వాగతం పలికారు. డిఆర్ఓ గంగాధర్ గౌడ్, జిల్లా కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావులు పుష్పగుచ్చాల తో ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు వేదమంత్రోచ్చారణ, పూర్ణ కుం భంతో స్వాగతిస్తూ కార్యాలయంలో పూజలు నిర్వహి ంచారు. జిల్లా సంయుక్త కలెక్టర్ గా భావన వశిష్ట బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలసిన సంయుక్త కలెక్టర్ పుష్పగుచ్చాలను అంద జేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికా రులు జిల్లా సంయుక్త కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. బాపట్ల జిల్లాకు సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నీ జిల్లాలోని పేద ప్రజలకు అందేలా చూస్తామన్నారు. ముఖ్యంగా రెవిన్యూ వ్యవస్థలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడకుండా పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా సాగేలా చూస్తామన్నారు. 2019 ఐఏఎస్ బ్యాచ్ గా వివిధ ప్రాంతాల్లో పనిచేశానన్నారు. ఇంతకు ముందు కృష్ణా జిల్లాలో ఏసి యుటి గాను, పార్వతీపురంలో సబ్ కలెక్టర్ గాను, జిఎస్ ఎస్ డబ్ల్యూ ఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ గాను, ఎఎస్ఆర్ జిల్లాలో సంయుక్త కలెక్టర్, రిటర్నింగ్ అధికారిగాను పని చేసిన అనుభవం ఉందన్నారు. కాకినాడలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తుండగా బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు ఇక్కడకు వచ్చామని, ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో ముందుకు వెళ్తామ న్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీఓలు పి.గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు, యన్.రామలక్ష్మి, బాపట్ల మండలం తహశీల్దార్ సలీమా షేక్, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భూ యజమానుల సంతకముతో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని పంట నమోదు కౌరు రైతుల పేరున అందజేసి దాని ఆధారంగా పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలని ఏపీ గౌరవ రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.బాలకోటయ్య పేర్కొన్నార. బుధవారం మండల కేంద్రమైన జరుగుమల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం 80 శాతం కౌలు రైతులే సాగు చేస్తున్నారు గత ప్రభుత్వంలో తెచ్చిన కవులు చట్టం ప్రకారం ఒప్పందన పత్రంపై భూ యజమానులు సంతకం పెట్టేందుకు అంగీకరిం చడం లేదన్నారు. దీంతో గుర్తింపు కార్డులు ఇవ్వక పోవడంతో పంటలు పండిస్తున్న కవులు రైతులు ప్రభుత్వ రాయితీలు అందక తీవ్రంగా నష్టపోతున్నారని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధన ప్రకారం ప్రతి కౌలు రైతులకు రెండు లక్షల రూపాయలు పంట రుణాలు పంట రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కౌలు రైతు సమస్యలు వెంటనే జిల్లా ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలని మండల డిప్యూటీ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి విమోజెస్, టి.సుబ్బారావు, సాల్మన్, టి.నారాయణ రావు జి.అంకయ్య, కసు కుర్తి ఎలమంద, ఏ.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఏపి బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధిగా ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుల జాబి తాను బుధవారం సాయంత్రం ఆ పార్టీ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 19 మంది నాయకులకు ఈ జాబితాలో చోటు దక్కింది. ప్రకా శం జిల్లా నుంచి డాక్టర్ ఏలూరి రామ చంద్రారెడ్డి ఈ జాబితాలో స్థానం పొందడం విశేషం. ఈ సందర్భంగా స్పందించిన డాక్టర్ ఏలూరి"ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తాను. బీజేపీ సిద్ధాంతాలు, ప్రజా ప్రయోజనాలు ప్రతీ వేదికలో గళమెత్తి వినిపిస్తాను" అని పేర్కొన్నా రు. రాజకీ యంగా, మేధోపరంగా బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, పార్టీ భవిష్యత్తు వ్యూహాత్మక ఆలోచనల్లో కూడా కీలక పాత్ర పోషించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొ న్నాయి. ఇక ఆయనకు ఈ పదవి దక్కడ ంతో అనుచరగణం సంబరాల్లో మునిగితేలుతున్నారు.

## పారదర్శకపాలనకు కూటమి ప్రభుత్వం ఆదర్శం



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సరుకుల పంపిణీకి స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టడం వలన పౌరసరఫరాల వ్యవస్థను ప్రక్షాళన చేసి రేషన్ పంపిణీని సక్రమంగా అందించి పారదర్శక పాలనకు ఆదర్శంగా నిలిచినట్లు మండల టిడిపి నాయకులు ఏ.రామకృష్ణంరాజు అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పెదరాజుపాలెంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానికి ప్రాధాన్యత ఇచ్చి రేషన్ లబ్ధిదారుల వివరాలు డీలర్ల వివరాలు క్యూఆర్ కోడ్ కూడిన స్మార్ట్ కార్డులు అందిస్తున్నట్లు రేషన్ సరుకులు పంపిణీలో అక్రమాలకు అవినీ తికి అడ్డుకట్ట వేస్తూ స్మార్ట్ కార్డులను ప్రవే శపెట్టడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమం లో ఏ.రామకృష్ణంరాజు,అట్లూరి సుబ్బ లక్ష్మమ్మ, డి.మాలకొండయ్య, విఆర్వో కె.మాల్యాద్రి, దర్శి ఆదినారాయణ, టి.సుబ్బారావు, సుబ్బా రాయుడు, డి.నాగసుబ్బారావు, డి.నాగరాజు, ఏసోబు, యేసు తదితరులు పాల్గొన్నారు.



## ఒంగోలు ఎంపి మాగుంట జన్మదిన వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఒంగోలు ఎంపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేడుకలకు మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో భారీగా టిడిపి నాయకులు ఒంగోలు ఎంపీ మాగుంట కార్యాలయం జన్మదిన వేడుకలకు అధిక సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ, ఈ.పద్మావతి, పి.పద్మావతి, పి.పెదబాబు, మాగుంట శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన వేడుకలు తెలియచేశారు.



## రైతులు ఎరువులు పంపిణీ: ఏవో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కె.బిట్రగుంట గ్రామంలో ఎరువుల సప్లై వెరిఫికేషన్ భాగంగా బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఇప్పటివరకు యూరియా 18 టన్నులు రైతులు అందించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ పాల్గొన్నారు. రైతులు ఎరువులు కావలసిన వాళ్లు రైతు సేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని ఏవో కాశీ విశ్వనాథ్ తెలిపారు.

## నేడు బోడపాడులో వైసిపి రచ్చబండ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బోడపాడు గ్రామం నందు గురువారం ఉదయం 10 గంటలకు జరుగును. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు విచ్చేయుదురు. మార్కాపురం మండలంలోని వైఎస్ఆర్సీపీ నాయకులు, ఎంపీపీ. జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ నెంబర్, గ్రామ సర్పంచులు, మార్కాపురం మండల విభాగ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ అధ్యక్షులు తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకాపా మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచురెడ్డి ప్రకటనలో తెలిపారు.

# అశ్రునయనాలతో సైనికుడు గోపిరెడ్డి అంతిమయాత్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఆసోదివారిపాలెం గ్రామానికి చెందిన సర్వింగ్ సోల్జర్ ఆసోది గోపిరెడ్డి సెలవలపై ఉండగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ మృతి చెందారు. బుధవారం స్వగ్రామమైన ఆసోదివారిపాలేంలో స్వర్గీయ సైనికుడు గోపిరెడ్డి పార్థీవ దేహానికి జరిగిన అంతిమ యాత్రలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు పాల్గొని పార్ధీవ దేహం పై మువ్వన్నెల జెండాను కప్పి రీత్‌లతోను, పూలమాలలతోను నివాళులు అర్పించారు. స్వర్గీయ సైనికుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.స్వర్గీయ సైనికుని అంతిమ యాత్ర గురించి తెలుసుకున్న బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, తన ఇంట్లో జరుగుతున్న శుభకార్యాల దృష్ట్యా తాను రాలేకున్నా, తన ప్రతినిధిగా బాపట్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు ద్వారా రీత్‌ను పంపించి తన సానుభూతిని తెలియ పరచటం ద్వారా సైనికుల పట్ల ప్రజాప్రతినిదిగా తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వేగేశన కు రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర కృతజ్ఞతలు తెలిపారు.ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా ఆదేశాల మేరకు వారి కార్యాలయం సిబ్బంది మునిపల్లె శ్రీనివాసరావు గోపిరెడ్డి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి, భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం లో భాగమైనటువంటి బాపట్ల అసోసియేషన్ సభ్యులు స్వర్గీయ సైనికుడు గోపిరెడ్డికి జోహార్లు అర్పించి బారతమాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో హెడ్ క్వార్టర్ తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా అధికారులు, 871 మీడియం రెజిమెంట్ మిలిటరీ అధికారులు, 23 ఆంధ్ర ఎన్‌సిసి బెటాలియన్ అధికారులు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బక్కా రామకృష్ణా రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పి రాధాకృష్ణమూర్తి, రుక్మదరరావు, రాయపూడి శ్రీనివాసరావు, అబ్దుల్ రహమాన్, పసుపులేటి ప్రసాద్, వసంతరావు, డివెంకటేశ్వర్లు, కావూరి వెంకటేశ్వర రెడ్డి మొదలగు మాజీ సైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేలను కలిసిన పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: కర్నూలులో బుధవార జిల్లా ఎమ్మెల్యేలను టిడిపి పామూరు మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు కలిశారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, గిద్దలూరు ముత్తుముల అశోక్ రెడ్డి లను గౌరవప్రదంగా కలిశారు. ఈ సమావేశంలో జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్ష సమావేశంలో పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నేడు జరగనున్న ప్రధాన మంత్రి మోదీ సభ ఏర్పాట్లను సమీక్షించారు.ఈ భేటీ లో టిడిపి యువ నాయకుడు పువ్వాడి రామకృష్ణ పాల్గొన్నారు.





## ఎంపి మాగుంటకి జన్మదిన శుభాకాంక్షలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఒంగోలు మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట. శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకముగా కలిసి జన్మదిన శుభకాంక్షలు తెలియజేసిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చంటి, పెద్దారవీడు మండల బిజెపి మాజీ అధ్యక్షుడు బొచ్చు కోటిరెడ్డి . బొకేలతో శాలువలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని శాఖ గ్రంధాలయం నందు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి లైబ్రరీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు పిచ్చయ్య హాజరయ్యారు. అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. రామిరెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవిత చరిత్ర విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉందన్నారు. ఆయన పౌర పురస్కారాలైన పద్మభూషణ్, పద్మవిభూషణ్ మరియు భారతరత్నలతో సహా అనేక పురస్కారాలను అందుకున్నారన్నారు. పిచ్చయ్య మాట్లాడుతూ చదువుకోవడానికి పేదరికం అడ్డు రాదని, విద్య వలనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని అబ్దుల్ కలాం నిరూపించారన్నారు. అబ్దుల్ కలాం భారతదేశానికి ఒక ప్రముఖ శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' గా ప్రసిద్ధి చెందారు. బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. శివప్రసాద్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం నేటితరం విద్యార్థులకు ఆదర్శప్రాయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కిషోర్, కార్యదర్శి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం



కొమరోలు, మేజర్‌న్యూస్: మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శనీయుడని ఆయన నుండి నేర్చుకోవాల్సినేటివి ఎన్నో ఉన్నాయని ఎస్విఎన్ఆర్ఎం ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ రేవతీలు స్థానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి, ఉన్నత శిఖరాలకు చేరుకొని, ఆయన జ్ఞాపకాలు, స్మృతులు, ఆయన చేపట్టిన సమాజ ఉపయోగకరమైన సూచనలు, సలహాలు మరువలేనివని, అవి ఎప్పటికీ జీవించే ఉంటాయని, అందుకే ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శనీయుడుగా తీసుకొని, అటువంటి మహనీయులు, మేధావుల బాటలో నడుచుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఆయన అధిరోహించిన పదవులను, సాధించిన ఘనతను, విద్యార్థులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒడా చైర్మన్ రియాజ్‌ను కలిసిన జనసేన నేతలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైలంలో ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో శ్రీశైలం వెళ్తున్న ఒడా చైర్మన్, ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్‌ను దోర్నాలలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన దోర్నాల మండల జనసేన పార్టీ అధ్యక్షులు కేతి వెంకట మోహన మురళీ, వేమా దాసయ్య, పండు వెంకటేశ్వర్లు, గుర్రం ప్రసాద్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న కాలనీలో చెత్తకుండి ఏర్పాటు చేయిస్తా

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణ పరిధిలోని వేలమూరుపాడు జగనన్న కాలనీలో చెత్తకుండీ ఏర్పాటు చేస్తానని స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు అన్నారు. కాలనీలో నివసిస్తున్న ప్రజల విన్నపం మేరకు ఆయన బుధవారం సాయంత్రం సానిటరీ ఇన్స్పెక్టర్ బలరాం రెడ్డితో కలసి జగనన్న కాలనీ కి వెళ్లి పరిశీలించారు. రోడ్ల వెంబడి చెత్త వేయకుండా మున్సిపల్ అధికారులతో మాట్లాడి చెత్త కుండీ ఏర్పాటు చేయిస్తానని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

# బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కయ్యపాలెం పంచాయతీలో చీరాల ఇంజనీరింగ్ కాలేజీ వెనుకవైపు ఉన్న జంగిలి కోటేశ్వరరావు కాలనీ యానాది కులానికి చెందిన పిట్ల సూరిబాబు ఆంజనేయులు (వయస్సు 45 సంవత్సరాలు) మద్యానికి అలవాటు పడి, కాలనీలోని చిన్న వయస్సు కలిగిన ఆడపిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉండడం వల్ల గతంలో కాలనీ వాసులు అతనిని మందలించారు. అయినా అతని ప్రవర్తన మారలేదు. 10వ తేదీ సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో అదే కాలనికి చెందిన 7 సంవత్సరాల వయస్సు కలిగిన మైనర్ బాలికను తినుబండారాలు కొనిపిస్తానని మాయమాటలు చెప్పి, ఆ కాలనీలోని ఒక పాడుబడిన ఇంటిలోకి తీసుకొని వెళ్లి మానభంగం చేశాడు. ఇది గమనించిన మరో మైనర్ బాలిక విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు తెలియజేయగా, వారు వచ్చి ముద్దాయిని బయటకు తీసుకొని దేహశుద్ధి చేశారు. ఆ సమయంలో ముద్దాయి వారి నుండి తప్పించుకొని పారిపోయాడు.మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీరాల రూరల్ (ఈపూరుపాలెం) పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, (ఐపీఎస్ ) చొరవతో చీరాల డిఎస్పీ ఎమ్.డి. మోయిన్ దర్యాప్తు అధికారిగా ముద్దాయి ఆచూకీ కోసం 3 ప్రత్యేక బృందాలను ఏర్పాడి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, సీసీ కెమెరాలు మరియు ప్రత్యక్ష సాక్షులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ముద్దాయి వేటపాలెం మండలం కాటారిపాలెంలోని జీడి మామిడి తోటలలో తలదాచుకుని ఉన్నాడని ఖచ్చితమైన సమాచారం అందింది.చీరాల డిఎస్పీ ఎమ్.డి. మోయిన్ 15 వ తేదీ మధ్యాహ్నం 1 గంట సమయంలో మధ్యవర్తులను వెంటబెట్టుకొని ఆ ప్రదేశానికి చేరుకొని, జీడి మామిడి తోటలో దాగి ఉన్న ముద్దాయి బిట్ల సూరిబాబును అదుపులోకి తీసుకొని అతడిని విచారించి, సాయంత్రం 3.30 గంటల సమయంలో అరెస్ట్ చేశారు. ముద్దాయిని రిమాండ్ నిమిత్తం సంబంధిత కోర్టులో హాజరుపరచనున్నారు.కేసు దర్యాప్తును వేగవంతంగా నిర్వహించి, భౌతిక సాక్షాదారాలు మరియు నిపుణుల నివేదికను త్వరితగతిన పొందిన తర్వాత, అవన్నీ క్రోడీకరించి సంబంధిత న్యాయస్థానంలో ముద్దాయిపై అభియోగ పత్రం దాఖలు చేసి, కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో చీరాల డిఎస్పీ ఎమ్.డి. మోయిన్, చీరాల రూరల్ సీఐ పి. శేషగిరి, ఎస్ఐ ఎ.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి కృషి చేద్దాం: చైర్మన్ చుండూరి

అద్దంకి, మేజర్‌న్యూస్: అందరూ కలిసికట్టుగా ఆలయ అభివృద్ధికి కృషి చేద్దామని పాలకమండలి చైర్మన్ చుండూరి సుధాకర్ రావు అన్నారు. సమావేశము మందిరంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ ఈవో తిమ్మా నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా కుటుంబం మాదిరిగా ఉండి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రసన్నాంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయరాదన్నారు.అన్నారు. స్వామి వారి భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలన్నారు. దర్శనం సమయంలో ఎలాం టి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. గతంలో ప్రమాణస్వీకారం చేయ లేకపోయిన ట్రష్టి చంద్రశేఖర్ చే ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమ ంలో పాలక మండలి సభ్యులు, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## జాండ్రపేటలో శక్తి టీం బృందం అవగాహన

చీరాల రూరల్ మేజర్‌న్యూస్: చీరాల మండలం జాండ్రపేటలో బాలాజీ ట్యూషన్ సెంటర్ వద్దచీరాల సబ్ డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో బ్యాక్ టచ్ అండ్ గుడ్ టచ్ మత్తు పదార్థాలు, ఆన్లైన్ స్కామ్స్ సెల్ఫోన్, బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే శక్తి టీంను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో శక్తిపీఠం బృందం తదితరులు పాల్గొన్నారు.



## కోటి సంతకాల సేకరణలో మాజి ఎమ్మెల్యే అన్నా

పొదిలి, మేజన్యూస్: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 20వ వార్డ్ ప్రకాశ్ నగర్, పొదిలి మండలం ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ప్రజల మద్దతు కోటి సంతకాల సేకరణ. ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలని మాజీ ఎమ్మెల్యే అన్నా అన్నారు. మార్కాపురంలో వైద్య కళాశాల ఉండటం. ఈ ప్రాంత పేద రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నాయకులు కస్ముర్తి ఆదేన్న పట్టణాధ్యక్షులు, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కె.వి రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, గొలమారి చెన్నారెడ్డి, మాజీ జెడ్పిటిసి సాయి రాజేశ్వరరావు, మండల కన్వీనర్లు గుజ్జుల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జి శీనువాసులు కలం సుబ్బారెడ్డి, వర్షం ఫిరోజ్ షేక్ మస్తాన్వలి మాజీ పట్టణ కన్వీనర్జూర్జహాన్ బేగం, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి అవకాశాల కల్పలే ధ్యేయంగా పని చేయాలి: కలెక్టర్ పి. రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ :నైపుణ్యాభివృద్ధి, మరిన్ని ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా పరిశ్రమలు, అనుబంధ విభాగాలు పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, ఏపీఐఐసీ ఉన్నతాధికారులతో బుధవారం ప్రకాశం భవనములోని తన చాంబర్లో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేవలం శిక్షణకే పరిమితం కాకుండా వ్యాపారాలను విస్తరించుకునేందుకు అవసరమైన డీ.పి.ఆర్ రూపకల్పన, బ్యాంకు రుణాల మంజూరు వంటి ప్రక్రియ పూర్తయ్యేంతవరకు తోడుగా నిలవాలని స్పష్టం చేశారు. ముడి సరుకుల లభ్యత నుంచి ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు అవసరమైన సహకారాన్ని కచ్చితంగా అందించాలన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నది ముఖ్యమంత్రి ఆశయమని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సమావేశం అనంతరం పారిశ్రామిక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు 'ఏపీఐఐసీ – ఇండస్ట్రీ భాగస్వామ్య డ్రైవ్' పేరుతో అక్టోబర్ 15వ తేదీ నుంచి నవంబర్ 15వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల పోస్టరును కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్, వివిధ ప్రభుత్వ పథకాలపై చేతి వృత్తుదారులకు అవగాహన కల్పించే సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ దేశానికే తలమానికం

- పెద్ద కంపెనీలను మన రాష్టానికి రాకుండా తరిమేసిన జగన్మోహన్ రెడ్డి
- యువత ఉద్యోగాల దిశగా మంత్రి లోకేష్ కృషి
- టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: గూగుల్ డేటా సెంటర్ మన రాష్టానికి తలమానికమని అది అందరికి చాలా ఉపయోగకరమని యర్రగొండపాలెం టిడిపి ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. కూటమి పాలనలో భారీ పెట్టుబడులు, దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖ నగరానికి క్యూ కడుతున్నాయి అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు జరుగుతు న్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేశ్ కృషి, శ్రమతో విశాఖ నగరం డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతోందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే విశాఖకు రూ. 6.50 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకోని రావడం ఎంతో సంతోషకరం అన్నారు.



పెట్టుబడుదారులతో ఒప్పందాలు, భూ కేటాయింపులు పూర్తయిన సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయి అన్నారు. గడిచినవైసీపీ హయాంలో ఐటీ కంపెనీలకు ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహాలు ఎగ్గొట్టారు అని ఆయన ఎద్దేవ చేశారు. ఐబీఎం, హెచ్.ఎస్ బీసీ ఉంటే పెద్ద కంపెనీలను విశాఖ నుంచి గత ముఖ్యమంత్రి జగన్ మోహాన్ రెడ్డి తరిమేశారని అన్నారు. ఐదేళ్లలో విశాఖ కేంద్రంగా యువతకు భారీగా ఐటి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు.

## మండలంలో సర్వసభ్య సమావేశం




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు త్వరతగతన ప్రజల సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కుమ్మనపల్లి గ్రామపంచాయతీ బిల్డింగుకు 32 లక్షల రూపాయలు శాంక్షన్ అయిన అధికారులు తెలియజేశారు అలాగే సర్పంచ్ ఎంపీటీసీ మిట్టపాలెం గ్రామ పంచాయతీ బిల్డింగు ఏర్పాటుకు కృషి చేయాలని తెలియజేశారు సిబ్బంది రైతులకు మునగ సాగు కు మరియు కొరమను సాగు గేదెల పెంపకం పై 35శాతం సబ్సిడీ అందజే యడం జరుగుతుందని మండలంలో 617 గ్రూపులు ఉన్నాయని ప్రతి మహిళ గ్రూపులో ఉండాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందని అన్నారు. మండలంలో స్త్రీ నిధి 90 కోట్లు బకాయి ఉందని ప్రజాప్రతిన్నిలు రికవరికి సహకరించాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారులు 20 రకాల పండ్లతోట్లకు తీగజాతి కూరగాయలకు లక్ష రూపాయలు రాయితీ అందిస్తున్నారని తెలియజేశారు. హౌసింగ్ ఏఈ మండలంలో 640 హౌసుల కోసం అర్జీలు పెట్టారని గతంలో సగం కట్టుకున్న ఇండ్లను మార్చి లోపు పూర్తి చేసుకుంటే బిల్లులు వస్తాయని లేకుంటే కొత్త హౌసులు కూడా శాంక్షన్ చేసే అవకాశం లేదని అన్నారు రెవిన్యూ అధికారి తహసిల్దార్ షేక్ నాగులు మీరా మాట్లాడుతూ మండలంలో 27 రెవెన్యూ గ్రామాలు ఉండగా 10 గ్రామాలు రీ సర్వే పూర్తయినవి 23,460 మంది ఓటర్లు ఉన్నారు. మండలంలో కొత్త పోలింగ్ బూత్ కు ప్రభుత్వం అవకాశాలు కల్పించారు అని తెలియజేశారు. ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఏ శ్రీకాంత్, ఎంఈఓ 2 రమణయ్య,వైస్ ఎంపీపీ బెంజిమెన్, రుద్రపాటి శోభ, ఎంపీటీసీ నారాయణస్వామి, తాని గుండాల తిరుపతిరెడ్డి పలు శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

## వాడరేవు ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: చీరాల రామాపురం బీచ్ లకు వచ్చే పర్యాటకులు ప్రమాదాలకు గురికాకుండా ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం బాపట్ల' చీరాల రామా పురం బీచ్ ల్లో పర్యాటకులు ప్రమాదాల గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రామపురం బీచ్ లో 5గురు పర్యాటకులు ఈతకొడుతూ ప్రమాదానికి గురై మరణించారని ఆయన అన్నారు. బాపట్ల, చీరాల, రామాపురం బీచ్ లో పర్యాటకులు భవిష్యత్తులో ప్రమాదాలు జరగ కుండా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. బీచ్ లో సముద్ర స్నానానికి వచ్చే పర్యాటకులకు ఆడియో, వీడియోల ద్వారా అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. సముద్ర తీర ప్రాంతం వద్ద మైకుల ద్వారా అనౌన్స్మెంట్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. సముద్రం లోకి స్నానానికి వెళ్లేవారు మద్యం సేవించకుండా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సముద్రంలో ఈతకు వెళ్లే పర్యాటకులకు సముద్రంలో నిర్దిష్టమైన లోతు వరకు మాత్రమే వెళ్లే విధంగా వారికి సూచనలు చేయాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా అగ్నిమాపక అధికారి వినోద్,జిల్లా అధికారులు, బాపట్ల, చీరాల రామాపురం రిసార్ట్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ క్షిపణి శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలామ్ శాస్త్రపరిశోధన రంగంలో రాణించి ప్రపంచస్థాయి క్షిపణి శాస్త్రవేత్తగా పేరుగాంచినట్లు పలువురు అన్నారు. బుధవారం అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా సిఎస్ పురం ఎస్టీ ప్రాథమిక పాఠశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్షిపణి శాస్త్రవేత్తగా అనేక పరిశోధనలు చేసి యుద్ధ విమానాన్ని తయారుచేసి నేడు ప్రపంచానికి ఆదర్శంగా భారతదేశం శాస్త్ర,సాంకేతిక రంగాల్లో రాణించడానికి అబ్దుల్ కలాం కృషి గొప్పదని నేటియువత కలామ్ మార్గదర్శకాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యల్.ఆంథోనీ, ఉపాధ్యాయురాలు డి.పున్నమ్మ, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి షేక్ గౌస్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళా పారిశ్రామికవేత్తల నూతన కార్యవర్గం

ఒంగోలు మేజన్యూస్: ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) మహిళా పారిశ్రామికవేత్తల విభాగం (సెంట్రల్ జోన్) నూతన కార్యవర్గం. భాధ్యతల స్వీకరణ కార్యక్రమం గుంటూరు లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, గుంటూరు డిప్యూటీ మేయర్ శ్రీమతి షేక్ సజీల, గుంటూరు కమిషనరేట్, సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ శ్రీ సుజిత్ మల్లిక్, ఐ.ఆర్.ఎస్. ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు శ్రీ పొట్లూరి భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ బి. రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీ సుబ్బారావు రావురి, వైస్ ప్రెసిడెంట్ (సెంట్రల్ జోన్) శ్రీ శిద్దా సుధీర్ కుమార్, చైర్మన్ (సెంట్రల్ జోన్) శ్రీ వి. సతీష్ బాబు, మరియు వైస్ చైర్మన్ (సెంట్రల్ జోన్) శ్రీ జి. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలపై వినతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలపై చీమకుర్తి పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. ఏ శ్రీనివాసులు రెడ్డి ని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) ఆధ్వర్యంలో బుధవారం కలవడం జరిగినది. నిప్పట్లపాడు పశువైద్యశాలలోని డాక్టర్ పోస్ట్ ని,పశు వైద్యశాలల్లో రైతు సేవా కేంద్రాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి పశు వైద్య సేవలు పెంచాలని, గొర్రెలు మేకలకు అవసరమైన అన్ని రకాల నాణ్యమైన టీకాలు,డి వార్మింగ్ మందులు ఉచితంగా ఇవ్వాలని సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు,రెండుసార్లు వ్యాక్సినేషన్ చేయాలని,గొర్రెల బీమా పథకం ఉచితంగా అమలు చేయాలని మృతి చెందిన ప్రతి జీవానికి పదివేల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసపాటి వెంకట్రావు, మండల అధ్యక్షుడు బొడ్డు రామ్మూర్తి, మండల్ నాయకుడు చిట్టిబోయిన చిరంజీవి,చీమకుర్తి సొసైటీ కార్యదర్శి మేడిబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉద్యమం

### వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు

సంతనూతలపాడు,మేజర్‌న్యూస్:రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను చేసేందుకు టిడిపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల వైసీపీ కన్వీనర్ ఉట్ల నాగేశ్వరరావు తెలిపారు సామాన్యుడికి అన్ని విద్యలతో పాటు పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించే లక్ష్యంతో వైసిపి పనిచేస్తే ప్రస్తుత కూటమిప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు పేద విద్యార్థులు డాక్టర్లుగా వస్తే పేదలకు సాయం చేసేందుకు ముందుకు వస్తారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆకాంక్షను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి వ్యతిరేకిస్తూ మండలంలోని గురిజేపల్లి చవిటి పాలెం తంగేడు మళ్ళీ మిన్నికల్లు గ్రామాలలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు ఎర్రం రెడ్డి బ్రహ్మ రెడ్డి బండి కోటిరెడ్డి వెంకటేశ్వర్లు రాణి రాజ్ తదితరులు పాల్గొన్నారు

## గర్వించదగ్గ గొప్ప మేధావి అబ్దుల్ కలాం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రజ్ఞుడు, జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశభక్తుడు ఏపీజే అబ్దుల్ కలాం అని టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. భారతరత్న ఏపిజే అబ్దుల్ కలాం జయంతి టిడిపి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు,యిర్రి కోటిరెడ్డి, దారపనేని కొండబాబు, కొండిశెట్టి రమణయ్య, సాంబయ్య, మెంటా నరసింహారావు, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి ఆధ్వర్యంలో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



బాపట్ల మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం వద్ద 94వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం నాయకులు రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు బాపట్ల మండల అధ్యక్షులు ఏడుకొండలరెడ్డి, ఇనగలూరి మాల్యాద్రి జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, చీరాల వెంకటేశ్వర్‌రెడ్డి, జోగి రాజాబాబు శ్రీనివాసరావు ఇమ్మడిశెట్టి కాటన్ రాజు ఆడే మచ్చ శ్రీనివాస్ రెడ్డి వాలి శ్రీనివాస్ రెడ్డి వెంకట్రావు నర్రావుల పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం

చీరాల మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ విజయనగర్ కాలనీ వాస్తవ్యులు దుడ్డు నాగేశ్వరరావు కుమారుడు దిలీప్- మౌనిక వివాహ మహోత్సవ కార్యక్రమానికి చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి హాజరై నూతన వధూవరులను ఆశీనూతన దంపతులను ఆశీర్వదించిన కరం బలరాంర్వదించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు

# ప్రతిరోజు రిజిస్ట్రేషన్ల వివరాలను కలెక్టరేట్‌కు పంపించాలి

### జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతిరోజూ జరిగిన రిజిస్ట్రేషన్ల వివరాలను కలెక్టరేటుకు పంపించాలని జిల్లా రిజిస్ట్రారును కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశిం చారు. స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులతో బుధవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాల వారీగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం, మన జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా వచ్చిన ఆదాయం, రిజిస్ట్రేషన్ అనంతరం ఆటో మ్యూటే షన్, నిషేధిత భూముల వివరాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చేరుతున్న తీరు, తదితర అంశా లను జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు కలెక్టరుకు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ గతంలో జిల్లాలో ఫోర్జరీ సంతకాలు, నకిలీ స్టాంపులతో జరిగిన భూ కుంభకోణంపై ఆరాదీశారు. తమ భూమి తమ ఆధీనంలోనే ఉన్నా వెబ్ ల్యాండులో ఇతరుల పేరు ఉన్నట్లు ' మీకోసం ' కార్యక్రమంలో ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ సిహెచ్.ఎన్. వర ప్రసాదరావు, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. విపత్తుల నిర్వహణ - అగ్నిమాపక శాఖ, చేనేత - జౌళి శాఖ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, ఖజానాశాఖ అధికారులతోనూ కలెక్టర్ సమీక్షించారు. జిల్లావిపత్తుల నిర్వ హణ - అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు రఘునంద, జిల్లా ఖజానా అధికారి జగన్నాథ రావు, జిల్లా క్రీడా అధికారి రాజరాజేశ్వరి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థులను ప్రోత్సాహించేందుకే 'కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ'

### జాతీయ స్థాయి ప్రతిభ పోటీ పరీక్ష

### బ్రోచర్‌ను ఆవిష్కరించిన నిర్వాహక బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్:కే.ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్, బెంగుళూరు క్యాంపస్లలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్షని నవంబర్ 14నుండి 18 వరకు నిర్వహిస్తున్నట్లు కే.ఎల్. డిమ్డ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డా. జె.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఒంగోలు శ్రీచైతన్య కళాశాల ఆవరణలో పోటీ పరీక్షకు సంబంధించిన పోస్టరును ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ఈపరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులకు 100కోట్ల రూపాయల మేర మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా కే.ఎల్. డిమ్ విశ్వవిద్యాలయములో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌళిక వసతులు కల్పిస్తున్నామని, ప్రపంచంలోని అనేక ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేస్తూ 100 శాతం క్యాంపస్ ప్లేస్మెంట్స్ కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలియజేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరములో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో తమ విద్యార్థులు 4600లకు పైగా ఫ్రీ క్యాంపస్ ప్లేస్మెంట్స్ ఆఫర్ పొందారని వారిలో సంవత్సరానికి 40లక్షల నుండి 75 లక్షల వరకు అత్యధిక వేతనాలు పొందిన వారు కూడా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కే.ఎల్. డీమ్డ్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ ఇంచార్జ్ డా.జె.వి. షణ్ముక కుమార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక జోనల్ హెడ్. బి. శివరామకృష్ణ, శ్రీచైతన్య కళాశాల డీన్ యం.రామకృష్ణ, ప్రిన్సిపల్స్ జి.వెంకయ్య, ఎ.రామాంజనేయులు, కె. రవి కిషోర్, అకాడమిక్ ఇంచార్జ్ బి. కిషోర్, కే.ఎల్. డీమ్డ్ యూనివర్సిటీ ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల మేనేజర్లు కె.రాంబాబు, పి. ఆంజనేయ వరప్రసాద్ రావు, ఆర్. శేఖర్ బాబు, ఎ. మస్తాన్ వలి, షేక్ నయాబ్, జి. పార్థసారధి, కళ్యాణ్, జి.చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతి కోసం కలలు కనిన మహామనిషి

### అబ్దుల్ కలాంకు వైఎస్సార్సీపీ నేతలు ఘన నివాళి



పామూరు, మేజర్ న్యూస్: జాతి కోసం కలలు కనిన మాజీ రాష్ట్రపతి మహామనిషి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వైఎస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి సూచనల మేరకు పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు గట్ల విజయభాస్కర్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, షేక్ చాంద్ బాషా, నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, తుపాకుల ఆంజనేయులు, గడ్డం వెంకట నారాయణ రెడ్డి, చింతంరెడ్డి బాలిరెడ్డి, పాలేటి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో గల్లంతై మృతి చెందిన షారోన్, గౌతం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆమంచి



చీరాల రూరల్ మేజర్‌న్యూస్: చీరాల ఓడరేవు సముద్ర తీరంలో అలల తాకిడికి మరణించిన వేటపాలెం మండలం కొత్తపేట వడ్డే సంఘం చెందిన షారోన్, గౌతం మృతి చెందిన ఘటన విధితమే. ఈ క్రమంలో చీరాల మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నేత ఆమంచి బాధిత కుటుంబ పరామర్శించారు. జరిగిన విషాద ఘటనతో ఎంతో బాధ కలిగించిందిని ఆయన చెప్పారు. కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులను భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ చుండూరి వాసు, మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు.



## వైసిపి కోటి సంతకాల సేకరణలో మాజి ఎమ్మెల్యేలు అన్నా, ఉడుముల

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రం కొనకనమిట్లలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు మాట్లా డుతూ కోటి సంతకాల ప్రజా ఉద్యమం.ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాల న్నారు. ప్రజల మద్దతుతో మెడికల్ కళాశాల ప్రైవేట్ పరాన్ని అడ్డుకుంటామ న్నారు.ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి అధ్యక్షులు మోర శంకర్ రెడ్డి, ఎంపీపీ మురళి కృష్ణ , జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సింగల్ విండో మాజీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శి దొడ్డ ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏలూరి సంజీవ రెడ్డి, మరియు జిల్లా మరియు నియోజకవర్గ, మండల స్థాయి గ్రామ సర్పంచ్ లు , ఎంపీటీసీ లు ముఖ్య నాయకుల పాల్గొన్నారు.

## నేడు రామతీర్థంలో బహిరంగ వేలం పాట

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలంలోని రామతీర్థంలోని శ్రీమోక్ష రామ లింగేశ్వర స్వామి దేవస్థానంవద్ద 1 సంవత్సరము కొబ్బరికాయలు, పూజా ద్రవ్య ములు అమ్ముకొను హక్కుకు మరియు కార్తీక పౌర్ణమి ఒక్కరోజు కొబ్బరి చిప్పలు పోగు చేసుకొను హక్కు గురించి ఈ నెల 16వ తేది ఉదయం 10:30 గంటల నుండి రామతీర్థం దేవస్థానం వద్ద వేలంపాట నిర్వహించడం జరుగు తుందని దేవస్థాన కార్యనిర్వణాధికారి డి రజనీకుమారి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్లు గూడ చిదంబర శాస్త్రి, గూడ రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.